

# వయసు

లటవర్మ

తలుపు భళ్ళున తెరుచుకుంది.

"వదినా ! అలా తెల్లబోయి చూస్తావేమిటి?" అన్నాను.

"నువ్వా మధూ !.... రాలోపలికి." ఆమె ముఖంలో పరవశం, కళ్ళలో చిలిపితనం, నాకు చిరపరిచితమే ! ఆమె రఘు హృదయరాణి. మూర్తీభవించిన సౌందర్య జ్యోత్స్న. దృష్టి మరల్చుకుని యిల్లంతా కలయజూశాను.

"రఘు ఏడి ?"

"ఆఫీసుకి వెళ్ళారు. ఐదింటికే యికవచ్చేది. ముందు నువ్వులేచి స్నానంచెయ్యి." స్నానం చేస్తున్నంతసేపూ మనస్సు గతంలో విహరించ సాగింది.—

రఘు, నేను కాలేజీలో ప్రాణస్నేహితుల మయ్యాము. అతను సాధుస్వభావి. నేను ఉద్రిక్తహృదయుడిని. చదువులో ఫస్టు అతనయితే—ఆటల్లోనేను. అతడు నిండుగా ప్రవహించే గంగ—త్రుళ్ళిపడి పొంగే యమునను నేను. ఇరువురివి విరుద్ధప్రకృతులే అయినా ఆట్లా సంగమమయింది !

ఆరోజు బాగా గుర్తు, తన పెళ్ళి చూపులకి రఘు నన్ను తీసుకు వెళ్ళాడు. ఫలహారాలన్నీ అయినాక వదినను...కాదు ఓ అప్సరను తీసుకువచ్చి మా ఎదురుగా కూర్చోబెట్టారు.

రఘు పరిస్థితి అప్పు డెలావుందో కాని... నేను మాత్రం స్పృహ కోల్పోయాను. మిరిమిట్లుగొలిపే ఆమె సౌందర్య జ్యోత్స్న నా కన్నులలో మత్తుజల్లి ఒడలు పులకింపజేసింది. అందానికే మారు పేరు ఆమె. అప్పు, అప్పుడే

అనుభూతి తలుచుకుంటే యిప్పటికీ నా ఒడలు పరవశించి పోతుంది. మనస్సు మధురగీతిక పాడుతుంది.

కాని, యింతలో పెద్దలెవరో ఆమెను ప్రశ్నించటంతో యిహ లోకంలోకి వచ్చాను. వెర్రిగా రఘువైపు చూశాను. నిండుకుండ - నాలో చెలరేగేఉద్వేగం అతనిలో మచ్చుకయినా కానరాలేదు. అతని పెదవులపై చిరునవ్వు నన్ను సందిగ్ధంలో పడవేసింది.

తనకిష్టం లేదని రఘు చెప్తే ఎంత బాగుండును? ఎందుకో అలా అనిపించింది. అంతలోనే యింతటి అందాలరాశిని చూస్తూ ఎంత జడుడయినా జారవిడుచుకో గలడా?- అనిపించింది. ఏదో నాకు దక్కవల్సిన వస్తువు నా చేయి జారిపోతున్నంత బాధ కల్గింది.

అభిప్రాయం ఉత్తరం ద్వారా తెలుపుతామన్నారు రఘు నాన్నగారు. యాంత్రికంగా అంతటితో బయటకు నడిచాము.

నేనింకా అదే "మూడ్"లో వున్నాను. మానసవీణ మూగపోయినట్లయింది. రఘుకి యిష్టమే కావచ్చు పోనీ ఆమె అతన్ని తిరస్కరిస్తే! అందచందాలలో ఆమెకు రఘు ఏమీ తీసిపోడు. మంచి ఉద్యోగముంది.

ఛ! నా స్నేహితుడికోసంచూడటానికివచ్చిన పిల్లను నా స్వంతం చేసుకోవాలన్న యీ పాడు ఆలోచన లేమిటి నాకు? నన్ను నేనే అసహ్యించుకున్నాను ఆ సమయంలో!

కాని, బుద్ధి ఎంత మొరాయిస్తున్నా మనస్సు ఆమె సౌందర్యామృతంతో నిండి మత్తుగా తూగిపోతోంది ...

"ఎలా వుందిరా మధూ"...

రఘు కేమని చెప్పను? మాటలు తడబడ్డాయి, "నీ...నీకు నచ్చిందా ముందు" నవ్వు తెచ్చి పెట్టుకున్నాను.

"అహ,( నీది కళాహృదయంకదరా. నా స్నేహితుడి కెటువంటి..."

ఎవరో వెన్నుచరిచినట్లయింది. ఇంతటి విశ్వాసపాత్రుడైన నా రఘూకేనా నేను మోసం తలపెట్టింది? నేనే విషం నూరిపోసినా అది నిజమని నమ్మే విమల హృదయుడిని - ప్రాణ స్నేహితుడిని నిరుత్సాహ పఱచి - యీ సంబంధం చెడగొడితే నా పాపానికి నిష్కృతి వుంటుందా? ... లేదు. నేనీ ఘోరానికి తలపడి మా స్నేహానికి కళంకం తీసుకురాకూడదు. రఘుకి ఆమెతోటే వివాహం కావాలి. అతని ఆనందమే నా పరమానందంగా భావించాలి!

అతనిమాట కడ్డువస్తూ, "...శారద నాకు వదిన అవటంకన్నా ఏంకావాలి?" అన్నాను—

"ఏమయ్యా మధు బాబూ! మా టాంకులోని నీళ్ళన్నీ అయిపోయాయా - యింకా మిగిలాయా?" వదిన పిలుపుకి వాస్తవంలోకి వచ్చి — అబ్బ ఆలోచనలో పడి యింతసేపు స్నానం చేసానేమిటి - అనుకున్నాను.

"ఆ! ఆ! వచ్చేశానువదినా!" హడావిడిగా బయటకువస్తున్న నన్నుచూసి కిలకిలానవ్వింది. నాకు కిత కితలు పెట్టినట్లయింది.

"నీ ఒంటిమీద ముత్యాలు జారిపోతున్నాయి. కొంచెం ఒత్తుకోకూడదు!" అబ్బ! ఆమె మాటలతో యిలా కవ్విస్తుందేమిటో!

"జారిపోయే ముత్యాలను చూసినప్పుడుండే అందం - అవి తువ్వాలులో కింకిపోతుంటే వుండదు వదినా!"

"పర్వాలేదు, అబ్బాయి దారినపడ్డాడు."

ఇద్దరం యిల్లదిరిపోయేలా నవ్వాము.

ఆ తర్వాత భోజనం. వదిన ఏదో కబుర్లు చెప్తూనేవుంది. నేను సాధ్యమైనంతవరకు ఆమె చూపుల నుంచి తప్పించు కుంటూ అన్నం తింటున్నాను.

ఆమె కళ్ళల్లోని ఆకర్షణకి తట్టుకునే శక్తి నాలో లేదు. అందులో నేను నీళ్ళు పోసుకు వచ్చేసరికి తన స్నానంముగించి అలంకరించుకొని లేగులాబి టెరిలిన్ చీరలో మెరిసిపోతూ నాకెదురయ్యేసరికి నా నిగ్రహానికి పరీక్ష దాపురించినట్లే అయింది!

ఆ పెళ్ళిచూపులనాటి నామనః చాంచల్యాన్ని హృదయ భారం తీరుతున్న ఆశతో నా డైరీలో పొందుపరచుకున్నాను. కాని, వాళ్ళ సంసారాన్ని చూసినప్పుడల్లా నా మనస్సులో అంతర్గతంగా రగులుతున్న అగ్ని నన్ను దహించ నారంభించింది.

అప్పటినుంచి నాపై నాకు నమ్మకం తగ్గిపోయినట్లనిపించసాగింది. ఆమె ముందు నేనొంటరిగా నిలబడే శక్తిని కోల్పోయాను. అందుకనే, నేనే పిచ్చిపనీ చేయకూడదన్న దృష్టితో యిక్కడికి రాకపోకలు తగ్గించేశాను.

తనకు దూరంగా వెళ్ళి పోయినందుకు నిష్ఠురమాడాడు రఘు. కాని నవ్వేసి ఏదో కుంటిసాకు చెప్పాను. ఆ తర్వాత వాడెన్నోసార్లు నన్ను రమ్మని వ్రాశాడు. కాని, నేను ఏదో వంకపెడుతూ యిన్నాళ్ళు తప్పించుకున్నాను.

ఏదో ముఖ్యమైన విషయముందని — యీమాటు తప్పకుండా రమ్మని, లేకపోతే తానిక నాతో మాట్లాడదలుచుకో లేదని — అంటూ యింకా ఏదేదో నిష్ఠురంగా వ్రాశాడు. తీరా శలవుపెట్టి వస్తే తానిలా క్యాంపుకి వెళ్ళిపోయాడు. నిరుత్సాహమే అయ్యింది నాకు.

వాడింట లేని క్షణంలో శారద ఎదురుపడటం జరగకూడదని ఎంతగా ఆశించానో అంత నిరాశ చెందాను.

ఇదో పరీక్ష కాదు కదా అనిపించింది. ఆమె మాటలేవీ వినిపించుకోవటం లేదు.

"ఏమయ్యా అ ఆ ఉ ఊ లేకాని నీకింకేవీ రావా ఏమిటి? ఐదడుగుల ఎత్తున్న ఓ ఆడది ఎదురుగా కబుర్లు చెప్తోందన్న ధ్యాసయినా లేకుండా ఏమిటా మౌనం? రచయిత లింత ముంగిలా వుంటారని నేనెక్కడా వినలేదే!" అని నా భుజాలు పట్టుకు వూపింది.


"అబ్బే! ఏంలేదు. ఏదో గుర్తుకువచ్చి..."

"ఏదోనా! ఎవరోనా!" మునిమునిగా నవ్వింది శారద—కాదువదిన!

"అదిగో!" అన్నాను బుంగమూతిపెట్టి.

"కోపంవచ్చింది బాబూ! సరే, ఎవరో వచ్చేదాకా నేను భరించలేనుకాని...... ఆ కోపం నేను పోగొట్టేస్తాగా! ఏదీ యిలా చూడు......నాకళ్ళల్లోకిచూడు."

మంత్రముగ్ధుడినయ్యాను. ఆమె కళ్ళు వింతకాంతితో మెరిసి పోతున్నాయి—కాదు.



ఆ కాంతులేవో మత్తుమందు జల్లుతున్నాయి, "శారదా !" అని నా పెదవులు గొణిగాయి.

"ఏమిటా కొత్త పిలుపు !" ఆమె ఫక్కున నవ్వింది.

ఒళ్ళు పులకరించింది. ... అంతలోనే జలదరించింది. గట్టిగా కళ్లుమూసుకొని తల ప్రక్కకు త్రిప్పుకున్నాను." "క్షమించువదినా ! నోరుజారింది."

"మనస్సు జాఅలేదుగా !"

ఇంకే మనసు? ప్రస్తావన మార్చాలని పించింది. "నేను వస్తానని తెలిసికూడ రఘు ఆఫీసుకు ఎందుకు వెళ్ళాడు ?"

"ఆయనకు తెలుసా ? ... నాకు చెప్పలేదే!" ఆమె కళ్ళల్లో ఆశ్చర్యం !


నేను తెల్లబోయాను, అదేమిటి;నన్నురమ్మని వ్రాశాడు. ఏదో ముఖ్య విషయాలు మాట్లాడా లన్నాడు. నేనివాళ వస్తున్నానని వ్రాశాను కూడా !"

కాసేపు నాకు మతిపోయినట్లయింది. ఎంతో అన్యోన్యంగా వుండే భార్యభర్తల మధ్య యీ అరమెరిక లేమిటి ? ఆమె నిరుత్సాహపడటం నా కిష్టం లేదు. "బహుశా పని హడావిడిలో మర్చిపోయివుంటాడు. నేనాఫీసుకే వ్రాశానులే !" అన్నాను.

ఆ తర్వాత కాసేపు నిద్రపోవాలనిపించింది. నిజంగా నిద్ర వచ్చికాదు. ఆలోచనలతో నిద్ర ఎలా వస్తుంది ? వదిన నుంచి కాసేపు తప్పించుకోవాలనిపించి పక్క మీదకు చేరాను. అట్లా ఎందు కనిపించిందో నాకు తెలియదు

అలా ఆలోచనలోనే చిన్నగా కునుకుపట్టింది. కలతనిద్ర ! మెలకువ వచ్చేసరికి సాయంత్రం ఐదుగంటలు.

నా మంచం ప్రక్కనే కుర్చీలో కూర్చుని ఏదో చదువుతున్న వదిన నేను లేవటం చూసి. "గాఢ నిద్రపోతున్నావని లేపలేదు. వేడి వేడి కాఫీ త్రాగు. తేలిగ్గావుంటుంది," అందిఫ్లాస్కులోని కాఫీ గ్లాసులో పోసియిస్తూ. అప్పటి ఆమె తీరు,సౌమ్యత నాకుకొంత మనశ్శాంతినిచ్చాయి.



ఐదున్నరయింది. రఘురాలేదు. నా ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి.

ఇంతలో ఆఫీసుప్యూను వచ్చిచెప్పాడు.రఘు ప్రక్కవూరికి క్యాంపు వెళ్ళారుట! అర్జంటుగా వెళ్ళవల్సి రావటం వల్ల యింటికి రాలేక పోయానని - రాత్రికిరానని చెప్పమన్నాడట!

నాకు మతిపోయినట్లయింది. ఏమిటిదంతా? ఎవరికీ నేనిక్కడకు వస్తున్నట్లు తెలిసినట్లు లేదే? రఘుకి నా ఉత్తరం అందలేదా? లేక చేయాలని...చేయాలని ఎందుకు చేస్తాడు నా పిచ్చిగాని. అనవసరపు ఆలోచనలతో బుర్ర పాడుచేసుకోవటం కంటే ఏ సినిమాకయినా పోవటం మంచిదనిపించింది.

వెంటనే, "వదినా! ఏదయినా సినిమాకి వెడితే కొంచెం బోర్ తగ్గుతుందేమో!" అన్నాను.

"అయితే యిట్టె డ్రస్సు మార్చుకుని వస్తానుండు." నా గుండెల్లో రాయిపడింది,

ఆమె తన గదిలోకి వెళ్ళిపోయింది. ఆమె నుంచి దూరంగా ఎంత తప్పించుకోవాలని నే ననుకుంటే...పరిస్థితి అంతగా విషమిస్తోంది!

నిజం చెప్పొద్దూ! మరోప్పుడయితే ఓ అందమయిన యువతివెంట సినిమాకి వెళ్ళాలంటే నేను ఆనందంతో అంగీకరించేవాడిని. కాని ఇప్పటికే పాయసంలో యీగలాగ కొట్టుకులాడుతున్న నాకు యీ సినిమా ప్రోగ్రాము కంగరు పెట్టిందనే చెప్పాలి.

"నువ్వు రావద్దు" అని ఆమె కెలా చెప్పను?

"నన్ను చూస్తే నీకెందు కింత భయం?" అని ఆమె ప్రశ్నిస్తే ఏమని చెప్పను?

ఇక నిగ్రహం తప్ప నాకు గత్యంతరం లేదు. వదిన అలంకరించుకొని వచ్చింది! ఒక్కక్షణం కంటే ఆమెను పరీక్షించలేదు. గతంలో నేను సెలక్టను చేసి తెచ్చిన చీరనే కట్టుకుంది. నాకు తెల్సు-ఆమె అలంకారాలకే అందం తెస్తుందని, పిచ్చివాణ్ణి చేస్తుందని.

సృష్టి చిత్రమే అంతేనేమో! దేనినుంచి మనం పారిపోదా మనుకుంటామో అదే మనకి మరింత దగ్గరగా వస్తుంది.

ఇంటికి తాళంవేసి బయటకు వచ్చాము.

"ఈ సూటులో క్రొత్త పెళ్ళి కొడుకులా వున్నావు తెలుసా!" వదిన నవ్వింది.

"నాకెలా తెలుస్తుంది?"

"నాలాంటి అమ్మాయి చెప్తేకాని అబ్బాయి గారికి ... తెలియదు కాబోలు!..."

ఇంక ఆమె మాటలు పొడిగించాలని లేదు. "టైమైంది. త్వరగానడువు. ఆవీధి చివర్లోకాని రిక్షాలు దొరకవు కూడా!" అన్నాను.

"నీలాంటి రచయితలంతా మమ్మల్ని హంసగమన అంటారుకదయ్యా!"

"అబ్బ. నీతో ఏదన్నా చిక్కే!......"

"పూర్తి చెయ్యి - అందమైన ఆడవాళ్ళతో వేగటం కష్టంబాబూ! —" అని

ఇంకేమనను? ఆమెనవ్వుతో శృతి కలిపాను.

వీధి మొగలో ఒకే రిక్షా కనిపించింది. మరో రిక్షా కోసం అటూ యిటూ చూశాను.

"దేనికని చూస్తున్నావు?"

"మరి రెండు రిక్షాలు కావద్దూ!"

"ఏం? నేను రిక్షా పట్టేంత లావున్నానేమిటి! మతిలేకపోతేసరి...నా!" అని తను రిక్షాలో కెక్కి కూర్చుంది. ఇంక ఎక్కి ఆమె సరసనే కూర్చోటంతప్ప నాకు గత్యంతర మేముంది?

రిక్షా కుదుపుల కొకరి భుజా లింకొకరికి రాసుకుంటున్నాయి. నా ప్రాణా లవిసిపోతున్నాయి. మనస్సంతా ఏదో అల్లకల్లోలమయిపోతోంది. ఆమె వైపు చూడటానికే నాకు భయంగా వుంది. నా నిగ్రహం సడలిపోతున్నట్లుగా కంగారు. గుండెల్లో ఏదోమంట!

మరిదేం ఖర్మమో-ఓ చక్రం గోతిలోపడిన కుదుపుకి అమాంతం ఆమె వచ్చి నా ఒళ్ళో పడింది. అప్రయత్నంగా ఆమె చుట్టూ నా చేతులువేసి పొదివి పట్టుకున్నాను. జివ్వుమని నరాల్లో రక్తం పెల్లుబికింది.

ఆ ఆవేశంలో, "కొంచెం చూసుకు తొక్కవయ్యా!" అని రిక్షావాడిమీద విరుచుకు పడ్డాను. వాడేదో సణుక్కున్నాడు.

వదిన మెత్తగా నవ్వింది. "పాపం వాడేం చేస్తాడు- అవతలి మనిషి అడ్డువస్తే!"

బాల్కనీలో కూర్చున్నాక కూడ సినిమా సాగుతోందన్న పేరేగాని, నా కళ్లు అక్కడ లేవు. క్రీగంట ఆమెను చూస్తూ భుజాలు తగల కుండా జాగ్రత్త పడటంతోనే సరిపోయింది. బుర్రనిండా ఆలోచనలు. రఘు ప్రవర్తనమీద కోపం - వదిన కవ్వింపుమీద కోపం - నే నీ పరిస్థితిలో యిరుక్కున్నందుకు నామీద నాకే కోపం !

ఇప్పటి ఆమె ప్రవర్తనలో క్రొత్తేమీలేదు. రఘు ఎదురుగా కూడ యిలానే వుండేది. కాని వాడున్నప్పటి నా మనఃస్థితి వేరు. ఇప్పుడు ఒంటరిగాడినై ఆమె కవ్వింపుకు పూరేకుల మధ్య చిక్కిన తుమ్మెదలా నలిగిపోతున్నాను.

అలా అని ఆమె ముభావంగా వుండి వున్నా భరించలేక పోయేవాడిని ... ఇప్పుడిలా అతి చనువుతో ఆమె కవ్విస్తున్నా భరించలేక పోతున్నాను. నాకున్నభయమల్లా...ఏపరిస్థితుల్లో నన్ను నేను మర్చిపోయి నా హద్దులు దాటి పోతానో అని, ఎప్పుడూరాని యీ విషమ పరిస్థితి నాకిలా ఎందుకు కల్గిందో ఆశ్చర్యం. కంగారు కలిగించాయి.

ఇంటర్వెల్ అయ్యేసరికి నా తల భారం హెచ్చి కణతలు బ్రద్దలవుతున్నాయి. "అబ్బ, తలపోటు" నా గొణుగుడు ఆమెకు వినిపించ కూడదని ఎంత ప్రయత్నించినా లాభం లేక పోయింది.


"పోనీ యింటికి పోదాం నడు" అని లేచింది ఆమె. ఇక ఏమాత్రం అక్కడ కూర్చునే ఓపిక లేదు నాకు.

బయటకు రాగానే, "ఓ సారిడాన్ వేసుకొని కాఫీ త్రాగుదుగాని పద !" అని దగ్గర్లో ని హోటల్లోకి దారి తీసింది. ఆమెను వారించు దామన్నా నా మాట కంటే ముందు ఆమె వెళ్ళి పోతోంటే యింకే మనను ?

హోటల్లో కూర్చున్నంతసేపూ ముళ్ళ మీదున్నట్లున్నాను. అందరి చూపులూ మా యిద్దరి మీదనే ! అన్నీ ఆమె తెప్పించింది. యాంత్రికంగా త్రాగి బయటకు నడిచాను. బిల్లు నేను చెల్లిస్తేనే బాగుండేదన్న ఆలోచన కూడ నాకు తట్టలేదు. బయటకు వచ్చాక నన్ను నేను తిట్టుకున్నాను మనసులో.

రిక్షాలో ఎలా యింటికి చేరామోకూడ నాకు తెలియదు. క్రిందకు దిగాక మళ్ళీ అదే పొర పాటు చేయటం యిష్టంలేక నా పర్సులోంచి డబ్బు తీసి గబగబా యిచ్చేశాను.

"బాకీ తీర్చుకున్నావు కదూ !"



"వదినా !" నా మనస్సు చివుక్కుమంది.

"వూరికే అన్నానయ్యాబాబూ. ముందుపైకి నడు..." ఆమె నా చెయ్యి వదల్లేదు. నాకు విడిపించుకోవాలన్న ధ్యాసా లేదు. మంత్రముగ్ధుడిలా అదిరి పోతున్న తలతో డాబా మీదకు నడిచాను.

అక్కడ వాలుకుర్చీలో నన్ను కూర్చోపెట్టి ఆమె క్రిందకువెళ్ళింది.

తల బ్రద్దలవుతున్నా ఆలోచనలు తెగటంలేదు. ఆయింట్లో అడుగుపెట్టిన దాదిగా జరిగినవన్నీ గుర్తుకురాసాగాయి. వదిన ప్రవర్తనలో ఎక్కడో ఏదో ఆంతర్యం వున్నట్లు నా కనిపించింది. ఆమెమాటలోను, ప్రతి కదలికలోను ఏదో ఆశ- ఆవేశం- అనూహ్యమైన సందేశం ప్రస్ఫుటమవుతున్నాయి...ఆ భావంకలిగే సరికి నా ఒడలు కంపించి పోయింది. ఏదో భయం నన్ను నిలువునా చుట్టేసింది.

ఎంత సరిపెట్టు కుందామన్నా ఆమె చిలిపి మాటలు, పరిహాసాలు తిరిగి నన్ను అదే భావం వైపు నెట్టసాగాయి! మనస్సుని వేరే విషయాలకి మళ్ళించుదామన్న నా ప్రయత్నం విఫలమైంది.

వదిన వచ్చింది. నాగుండెల్లోదడదడ. గట్టిగా కళ్ళుమూసుకున్నాను. ప్రక్కన జరిగే శబ్దాలను బట్టి ఆమె మంచాలు వేసి పక్కలు వేస్తోందని గ్రహించాను.

"మధూ!" ఆమధురనాదం,మృదుస్పర్శనాల్లో విద్యుత్తును ప్రసరింపజేశాయి. ఆమె కరస్పర్శలోని చల్లదనం—నా రక్తాన్ని వేడెక్కిస్తోంది. మనస్సు వద్దన్నా-శరీరం యిలా చలించి పోతూందేమిటో !

నెమ్మదిగా కళ్ళు తెరిచాను. ఆమె తన చెయ్యి నా ఫాల భాగంపై వుంచి "....తలనొప్పిగా వుందా మధూ !" అంది.

"ఊ !" అన్నాను.

"ఇలావచ్చి మంచంపై పడుకో !...కోటు తీసెయ్యి...." అని నాచెయ్యి పట్టుకునిలేవదీసింది. తలనొప్పి నన్నింత రోగిష్టివాడిలా దిగజార్చివేయటం నా కాశ్చర్యం కల్గించింది. అలానే వుండాలని నా మనస్సులో ఎక్కడో కోరిక మెదులు తుందనుకుంటాను.

యాంత్రికంగా మంచంపై వాలిపోయాను. ఆమె అమృతాంజనం తీసుకొని నా నుదురుకి కణతలకి రాసి మర్దన చేయసాగింది. నేను కళ్ళుచిట్లించి చూస్తూనేవున్నా, నన్ను తాకుతూ ఆమె అంత దగ్గరగా కూర్చుని సపర్యలు చేస్తూంటే నా ఒళ్ళంతా ఏదో గగుర్పాటుతో ఆవేశంతో వణికి పోసాగింది. ఒక్క క్షణం చాలు !—ఆమెను నా చేతులు చుట్టేసి నాలో ఐక్యం చేసుకోడానికి.

కాని, అంత ఆవేశంలోను ఏదో వివేకం- ఎక్కడో భయం నా చేతుల్లో నిస్సత్తువ కల్గించాయి. అప్రయత్నంగా ఆమెచేతి నట్లాగే నా నుదురుకి నొక్కుకొని, అమ్మా !" అన్నాను.

"రాకరాక వస్తే నీకింత పాడుతలనొప్పేటి మధూ ? ఎరక్కపోయి సినిమాకి వెళ్ళాము. ఎవళ్ళ దిష్టి తగిలిందో...పెళ్ళికొడుకులా వున్నావన్నాను. నా దిష్టే తగి..."

"వదినా !" ఆమె నోటిని నా చేతివ్రేళ్ళు మూసేసాయి.

"అదికాదు మధూ !"

"నిన్ననవసరంగా గాభరా పెడుతున్నాను. నా కిలా తరుచు వస్తూనే వుంటుంది. నువ్వేమీ కంగారుపడకు. నేనీపూట యిక ఏమీ తినలేను. నువ్వు భోజనం చేసిరా..."

"అలా కాదు. నువ్వు తింటేనే నేను తింటాను."

"నా బాధ నీకెలా చెప్పేది ?" అన్నాను ఉసూరు మంటూ.

"నీ బాధ ఏమిటో నాకు తెలుసు మధూ !" ఆమె చిన్నగా నవ్వింది. ఉలిక్కిపడ్డాను !

తేలుకుట్టిన దొంగలా మౌనం వహించాను. ఆమె నా చెయ్యి పట్టుకుంది. ఇక నాకు లేవక తప్పలేదు. ఇద్దరం క్రిందకు నడిచాము. బట్టలు మార్చుకొని వంటింట్లోకి వెళ్ళాను. ఇద్దరికీ భోజనాలు పెట్టింది.

"రఘువుంటే ఎంత బాగుండేది?" అన్నాను.

"బాగానే వుండే మరి ! రేపుకాని రారుగా !"

ఇంకేమనాలో తోచలేదు. అతని ఆఫీసు విషయాలేవో ఆమె చెప్ప సాగింది. నే నూకొడుతూ భోజనం ఎలాగో ముగించాను.

ఆమె ఎప్పటికి యిల్లు చక్క బెట్టుకు వచ్చిందో నాకు తెలియదు. అలాగే మగత నిద్ర కొరిగిపోయాను.

హఠాత్తుగా మెలకువ వచ్చింది!

చల్లనిగాలి. పుచ్చ పువ్వులా వెన్నెల. తల భారం తగ్గింది. నా మెడవరకు దుప్పటి కప్పి వుంది. అది వదిన పనే? గబుక్కున ప్రక్కకు చూసాను.

గాఢ నిద్రలోవుంది. ఆ పాల వెన్నెలలో ఆమె తళుక్కుమనే ఓ తారక. గాలి చిలిపిగా ఆమె పయ్యెదను తొలగించింది. అమె ఒంపు సొంపులు రెపరెపలాడే వలువలతో దోబూచు లాడుతున్నాయి. బిగించిన జాకెట్టులోంచి ఆమె యౌవన శోభను తిలకించే ఆవేశంలో జాబిలి వెర్రిగా వెన్నెల వాన కురిపిస్తున్నాడు. నిద్రలో కూడ ఆమె అధరాలపై మధురహాస చంద్రికలు, చలికి కదిలే ఆసోగకళ్ల కాంతులీనుతూ నున్నటి చెక్కిళ్ళు, చిరుగాలి చిలిపితనానికి ముఖంపై నర్తించే ముంగురులు - జాకెట్టు బోర్డరు క్రిందుగా పాలమీగడలా మెరిసిపోతూ ఆమె పొట్ట...


మరెప్పుడయినా అయితే, ఆ సౌందర్యరాశిని కన్నుల విందు చేసుకున్న ఆవేశంలో నేనేం చేసే వాడినో చెప్పలేనుకాని, ఆ సమయంలో ఒకే ఒక భావం నా వివేకాన్ని రక్షించింది: - నన్ను ఆమె ఆశించినదే అయితే, యిలా గాఢ నిద్రపోయివుండేది కాదు! పడుకునే ముందు ఆమె అన్నమాట లింకా నా చెవుల్లో గింగురు మంటున్నాయి.

"నీ బాధ ఏమిటో నాకు తెలుసు మధూ!"

అవును! తెల్సుకున్నది కనుకనే నా నుండి ఏ అపకారం జరగదన్న ధైర్యంతో ఆమె అలా నా ప్రక్కన యీ వెన్నెలలో ఒళ్ళు మఱచి నిద్రపో గలిగింది.

కాని, నేననుకొన్న దేమిటి? - తన్ను నన్నాశించి యీ రోజంతా కన్పించిందని! ఆమె ప్రతిమాటకి - ప్రతి కదలికకి ఓ వింత అర్థం తీసుకొని ఆమె ప్రవర్తనను నీచంగా వూహించాను. ఆ అప్యాయతను నా బలహీనత కనుగుణంగా అన్వయించు కున్నాను, ఆమె నన్ను కోరుతుందని నన్ను నేను వంచించు కున్నాను. ఆమె అనురాగాన్ని వికృతం చేసుకొని నన్ను నేనీ రోజంతా చిత్రవధ చేసుకున్నాను.

శారీరకంగా ఏ పొరపాటుచేసినా అంతబాధ పడేవాడిని కాదేమో! ఆ ఆవేశంలో చేసిన పనికి వచిన ఏశిక్ష విధించినా భరించగలిగేవాడి నేమో! కాని, మానసికంగా ఆమె అంతర్యాన్ని



నీచంగా అంచనా వేసుకొని ఆమెను తీరని అపచారం చేసాను.

ఆ పవిత్ర మూర్తికి ఎదురుగా నిలబడే అర్హత నా కింకెక్కడిది ? నా పాపం నన్ను దహించి వేస్తోంది తెల్లవారి లేచి ఆమె ముఖ మెలా చూడను ? పొరలివచ్చే దుఃఖం నన్ను క్రుంగ దీస్తే ఆమెకేమని జవాబు చెప్పను ? నా అవివేకాన్ని ఏమని చెప్పుకోను ?

ఇక అక్కడుంటే నాకు పిచ్చెత్తి పోయేలా వుంది.

"నన్ను క్షమించు వదినా !" ఆమె మంచం మీదుగా వొంగి అంటూండగానే ఎప్పుడు నాబుగ్గల మీదకు పొరిలాయో రెండు కన్నీటి బిందువులు నావ్యథతో బరువెక్కి జారి ఆమె ముఖం మీద పడ్డాయి.

ఉలిక్కిపడి గబగబ వెను దిరిగాను.

"మధూ !" నా కాళ్ళకు బంధాలు పడ్డాయి.

తిరిగి ఓడిపోయాను.

ఆమె ఒక్కుదుటునవచ్చి నా చెయ్యిపట్టు కుంది. నన్ను తనవైపుత్రిప్పు కొని నా ముఖం లోకి తేరిపారజూసింది, నాతలక్రుంగిపోయింది.

"నా కెందుకీ కన్నీటితర్పణం!" తన బుగ్గలపై పడిన అశ్రువుల్ని తుడుచు కుంటూ అంది. నా నోరుపెగల్లేదు. గొంతులో దుఃఖపు పొంగు. ముని పంటితో పెదవుల్ని నొక్కిపెట్టాను.

"అర్ధరాత్రి, కనీసం చెప్పి వెళ్ళాలన్న ఆలోచనయినా లేకుండా ఎక్కడి కని ?..."

"చేసిన పాపం బయటకు చెప్పుకునే ధైర్యం లేక ?

ఆమెనవ్వింది. "ఎవరు ? నువ్వా: ఎంటబ్బా నువ్వుచేసినపాపం !..."

నా నవనాడులూ క్రుంగిపోయాయి. ఇక ఆపుకోలేకపోయాను. ఆమె కాళ్ళపై వాలి బరువు తీరేవరకు ఏడుస్తూ వుండిపోయాను.

అమె నా చుట్టూ చేతులువేసి తన ఒడిలోకి తీసుకుంది. నా జుట్టులోనికి తన చేతివ్రేళ్ల అలా నిమురుతూ వుండిపోయింది. ఆ స్పర్శ లోని అలరింపు నా హృదయంలో ఓ మధుర విపంచిక. ఆ పలకరింపులోని నవ్యత నా పాపానికో నిష్కృతి. తల్లి ఒడిలో పసిపాపలా ఒదిగిపోయాను.

తన చేతుల్లోకి నా ముఖాన్ని తీసుకొని తన పమిటిచెంగుతో నా కన్నీళ్లు తుడిచింది. అప్పు డామె కళ్ళల్లో వెలిగిన జ్యోతికి అప్రతిభుడి నై పోయాను.

"నీ వెంత బేల హృదయుడివి ? నీ దింకా పసి హృదయమే ! ..." నాకంటే రెండేళ్ల చిన్నదయిన శారద వదిన మాటలు అవి !

మరొకప్పుడయితే ఆమాటలకు నవ్వేవాడిని. కాని, ఆ సమయంలో పసివాడిలా ఆమె కళ్ళ ల్లోకి వింతగా చూస్తుండి పోయాను.

"నా హృదయంలో చెలరేగే వ్యథ ... "

" ... నాకు తెలుసు మధూ ;"

"అదికాదు వదినా : ఈ రోజు నువ్వు చూపిన చనువుకి నేనే విపరీతార్థం తీసు కున్నానో - ఎంత నీచంగా ఆలోచించానో - వింటే నువ్వు నన్నసహ్యించుకుంటావు."

"అసహ్యించుకోవడం పిరికివాళ్ళ లక్షణం! ఇక తప్పంటావా ? అది నీదికాదు. నీ వయ సుది..."

కొరడా దెబ్బతగిలింది. "వదినా !"

"...అవును మధూ ! తన శరీరం తన మనస్సు చెప్పినమాట విననప్పుడు తనలో సంచలనం కలిగించేది వయసు మాత్రమేనని గ్రహించలేని నీ వంటి అమాయకు లంతా యిలాగే మానసిక సంఘర్షణకు లోనవు తుంటారు ..."

"...అయితే నిన్నుచూసి నా మనస్సు చలించటం..."

"...అక్షరాలా నీ వయసు తెచ్చిన బెడదే నయ్యా బాబూ ! కనుక. నీవు వెంటనే ఓయింటి వాడవు కావాలి ! "

"ఎందు కిలా నన్ను పరిహసిస్తావు వదినా ! నా పాపపుటాలోచనలకి నే నెంతగా కుమిలి పోతున్నానో నీకు తెలియదు " నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"అబ్బ! నా కన్నీళ్లు కూడ చూడాలని వుందా నీకు ? నీలో చెడుతలంపేవుంటే... నే నీపాటి

( మిగతా 74 వ పేజీలో )

మనరెడ్డి కాదన్నమాట. అయితే అతను కనబడ కుండా పోవటానికి కారణమేమిటి?

## 4

ఇంటికిచేరగానే విజయదగ్గర్నించి ఉత్తరం వచ్చింది అక్కడ వుండలేకపోతున్నాననీ ఒక వారంలోగా వచ్చేస్తాననీ. విజయవస్తుందనే సరికి కాస్తరిలీఫ్ దొరికినట్లనిపించింది.

ఆ సాయంత్రమే రంగారావు వచ్చాడు.

"ఒరే చాలా అర్జంటు పనిమీద వచ్చాను. నువ్వే గట్టెక్కించాలి!"

'ఏమిట్రా సంగతి?'

(70 వ పేజీ తరువాయి)

కిలా పవిత్రంగావుండే దాన్నేకాదు - నిన్నే చిన్నపిల్లాడిలా అలరించవల్సిన అవసరమూ ఉండేదికాదు. పెద్దపిల్లాడివయ్యే - నేనెలా విన్నెత్తుకొని బుజ్జగించగలను, చెప్పు?"

ఆమె బుగ్గమీతిచూసేసరికి అంతబాధ లోను నవ్వువచ్చింది.

"అమ్మయ్యా! ఇప్పటికి గాలివాన వెలి సింది. ఇక అసలు విషయం చెప్తాను. కోప గించుకోకు, ఆయన క్యాంపుకి వెళ్ళలేదు..."

ఉలిక్కిపడ్డాను. 'అయితే!"

"తన స్నేహితుడికో చక్కని చుక్కను చూపారులే!" ఆమెను తీసుకొని రావటానికి...

"...ఇదంతా మీరిద్దరూ ఆడిన నాటక మన్న మాట!" ఏదో సిగ్గు నన్ను చుట్టేసింది.

"ఆమె మా పిన్నిగారమ్మాయి. ఆమె ముందు నేను దివిటీనని శ్రీవారి ఉవాచ! మరి నీలాంటి పసివాడితో నా చెల్లెలు ఎలా వేగుతుందో నాకర్థం కావటం లేదు..."

"...ముందుముందు అదే అర్థమవుతుందిలే ...నీ మరిదిగారికి కాబోయే అర్ధాంగి—నా మరదలు—వెరశి నీ చెల్లెలు అయిన చి॥ సౌ॥ జానకీరాణి క్రింద నిరీక్షిస్తోంది. కొంచెం పోయి తలుపుతీయి భామామణీ!..." నిచ్చెన మీదుగా డాబాపైకి వచ్చిన రఘు మాటలు వినేసరికి నాలో ఆనందం. సిగ్గు, సంభ్రమం అన్నీ సమపాళ్ళల్లో మిళితమై పొంగి పొరలి నన్ను ముంచెత్తాయి.

వదిన నా బుగ్గమీద చిన్న దెబ్బవేసి, "ఇక మా చెల్లెలు చూపులకూపులకి సిద్ధంగా వుండ వయ్యా నా ముద్దుల మరిదీ!" అని ఒక పూపులో క్రిందకు పరిగెత్తింది.

'ఓ అయిదువేలు కావాలి. నోటు రాయమన్నా రాస్తాను. ఈ సారికి నన్ను నెగ్గించి పుణ్యం కట్టుకో'" అన్నాడు చేతులు పట్టుకుని.

వాడి స్థితిచూస్తే జాలేసింది. "నేను యింటి దగ్గర్నించి డబ్బు తేలేదు విజయ వస్తుంది కదా. యివ్వొచ్చుననే ధైర్యంవున్నా ఏకారణా నైనా రాకపోతే రంగారావుని నడిసముద్రంలో దింపినట్లవుతుంది. ఆ సంగతే చెప్పాను.

"బాబ్బాబూ" నువ్వే జూడాల్రా! ఈ గొడ వల్తో తిరగలేకుండా ఉన్నాను. ఇంకా కొంత జతపరచుకోవాలి. వారం లోగా వస్తుం దంటున్నావుగా!

"ఒకవేళ రాకపోతే, కీడెంచి మేలెంచ మన్నాడు!"

"అలా అనకురా నాయనా - నీదే భారం. వస్తా మరి పనుంది!"

తుఫానులావచ్చి వెళ్ళిపోయిన రంగారావుని అసలు విషయం అడగటం మరచాను. రెడ్డి ఏమైనట్లు? ఈ రాజశేఖర్ ఎవరు?

మునిలి కారియర్ తీసుకు వచ్చాడు. ఇలాటి సంగతులు మునిలికి తెలియకపోవు.అస లడిగినా అడక్కపోయినా వాళ్ళే చెప్పేస్తారు.కాని కొత్త కావటం వలన చొరవ తీసుకోడేమోనని నేనే అడిగాను.

'మునిలీ, రాజశేఖరరెడ్డి తెలుసా?'

అదేంటి బాబూ, మీకు తెలవదా. మనింటికి వచ్చే రెడ్డిగారు ఆరి అల్లుడే!

దీనితో కథ కొంచెం తెలిసింది. రెడ్డి సంగతి కూడా తెలిసే వుంటుందని అడిగాను.

"మనరెడ్డిగారుశానామంచోరుబాబూ ముందు యీర్నే నిలబెడదారను కున్నారంట ఆరిమావ గారు. ఈరికి గొడవలేం పట్టవు బాబూ వూళ్ళట్టుకు తిరగటంతప్ప. అస లాయనకి అదే కోపంగందా, యింటిపట్టు నుండడని!"